

ప్రజా రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

పేజీలు : 4 సంపుటి : 01 - సంచిక 172 ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ మంగళవారం 24- 9 - 2024 వెల - 2

Digital Edition


# మైనార్టీ సంక్షేమ న్యాయశాఖలపై సీఎం సమీక్ష



అమరావతిసెప్టెంబర్ 23( రిపబ్లిక్ న్యూస్)

- మైనారిటీ సంక్షేమ పథకాల రీస్ట్రక్చర్
- కడప హజ్ హౌస్, గుంటూరు క్రిస్టియన్ భవన్ పూర్తి కి సిఎం ఆదేశం
- నూర్ బాషా కార్పొరేషన్ ఏర్పాటుకు నిర్ణయం
- ఇమామ్ లకు, మౌజన్ లకు రూ.10 వేలు, రూ.5 వేలు గౌరవ వేతనం
- మైనారిటీలకు లబ్ది జరిగేలా వక్ఫ్ భూముల అభివృద్ధి
- మైనారిటీ సంక్షేమ శాఖపై రివ్యూలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు

2లో

## సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వాలి

### మన సమాజం - మన బాధ్యత సదస్సులో పిలుపునిచ్చిన మంత్రి ఫరూక్



విజయవాడ సెప్టెంబర్ 23 (రిపబ్లిక్ న్యూస్):

జాతి కుల మత భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం అయినప్పుడే దేశ అభివృద్ధి పరుగులు పెడుతుందని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. సోమవారం రాత్రి లబ్బీపేట జి.ఆర్.టి హోటల్లో అఖిలభారత మానవతా సందేశ సమితి సంస్థ ఆధ్వర్యంలో అవర్ సొసైటీ- అవర్ రెస్పాన్సిబిలిటీ పేరుతో డైలాగ్ ప్రోగ్రామ్ ను నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా మంత్రి ఎన్ ఎమ్ డి ఫరూక్,రిటైర్డ్ ఐజీ వెంకటేశ్వరరావు, ప్రముఖ వైద్యులు

2లో

## రాజకీయాల్లోకి మరికొందరు కింజరాపు వారసులు..

### ఒకేసారి ముగ్గురి పొలిటికల్ ఎంట్రీకి ప్లాన్



ఏపీ రాజకీయాల్లో కింజరాపు కుటుంబం రూటే సెపరేట్. ఆంధ్రప్రదేశ్ పొలిటిక్స్‌లో ఆ కుటుంబానికి ప్రత్యేక స్థానం ఉంది. ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు, కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తమ మాటల తూటాలతో ప్రత్యర్థులను కార్నర్ చేస్తుంటారు. కేంద్ర, రాష్ట్ర రాజకీయాల్లో చక్రం తిప్పిన నేత కింజరాపు ఎర్రన్నాయుడు. టీడీపీలో నంబర్-2 స్థానంలో కొనసాగారు. ఎర్రన్నాయుడు తర్వాత రాజకీయాల్లో అడుగుపెట్టారు అచ్చెన్నాయుడు. మంత్రిగా, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా కీలక బాధ్యతలు నిర్వహించారు. ఇప్పుడు మళ్లీ మంత్రిగా కొనసాగుతున్నారు. ఎర్రన్నాయుడు అకాల మరణం తర్వాత వారసుడిగా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చిన రామ్మోహన్ నాయుడు వరుసగా మూడు సార్లు సిక్కోలు నుంచి ఎంపీగా గెలిచారు. ఈసారి కేంద్రమంత్రిగా కొనసాగుతున్నారు.

2లో

## కూటమి ప్రభుత్వం 100 రోజులపాలనపై ప్రముఖుల ప్రశంసలు..

అమరావతిసెప్టెంబర్ 23( రిపబ్లిక్ న్యూస్)

ఏపీలో వరదలను ఎదుర్కొన్నతీరు సీఎం చంద్రబాబు పాలనదక్షతకు నిదర్శనమని ప్రముఖులు కొనియాడారు. కూటమి ప్రభుత్వం 100 రోజులపాలన సందర్భంగా సీఎం చంద్రబాబు పాలనపై ప్రశంసలు కురిపించారు. బాబు పాలన భవిష్యత్ తరాలకు, నాయకులకు ఓ విలువైన పాఠమని పలువురు సినీ, క్రీడా ప్రముఖులు కొనియాడారు. ఆయన నాయకత్వంలో ఏపీ అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందుతుందని, అందుకు ఆయన సుదీర్ఘ రాజకీయ అనుభవం, విజన్ ఎంతగానో తోడ్పడతాయని పేర్కొన్నారు. బాబు100 రోజులపాలనపై ఎవరేమన్నారంటే..

సీఎం చంద్రబాబు అధికారంలోకి రాగానే ప్రకృత్తి విపత్తు ప్రభుత్వానికి సవాలు విసిరిందని ప్రముఖ ప్రవచన కర్త చాగంటి కోటేశ్వరరావు పేర్కొన్నారు. "బాబు అనుభవదక్షతతో విపత్తును సమర్థంగా ఎదుర్కొన్నారు. ఆయనకు పంచ భూతాలూ సహకరించాయి. చంద్రబాబుకు ఉన్న అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపించాలని కోరుకుంటున్నా"అని చాగంటి పేర్కొన్నారు.

" సీఎం చంద్రబాబు వంద రోజుల పాలన బాగుంది. ప్రజలు సుఖ సంతోషాలతో, సురక్షితంగా ఉండేలా ఆయన చర్యలు చేపట్టారు. రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్నారు. చంద్రబాబుని చూసి గర్వపడుతున్నా. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఆయన పాలన సాగిస్తున్నారు. త్వరలోనే బాబును కలుస్తా. ఆంధ్రప్రదేశ్ పురోభివృద్ధికి నా వంతు సహకారమందిస్తా"

**- సోనూ సూద్, ప్రముఖ నటుడు**

"రాష్ట్రానికి ఎలాంటి నాయకత్వం కావాలో చంద్రబాబు 100 రోజుల్లోనే చూపించారు. కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవడంలో, రాష్ట్ర భవిష్యత్తు కోసం కఠిన నిర్ణయాలు తీసుకోవడంలో ఆయన చూపిన మార్గం ఆదర్శనీయం"

**- సునీతా కృష్ణన్, సామాజిక కార్యకర్త**

**భగవంతుడు మరింత బలానివ్వాలి..**

"సవాళ్లను దీటుగా ఎదుర్కొంటూ, అనుకోని విపత్తుల్ని సమర్థంగా అధిగమిస్తూ, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా సీఎం చంద్రబాబు దూసుకెళ్తున్నారు. ఆయన కార్యదక్షతకు భగవంతుడు బలం చేకూర్చాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా" - ఉదయభాను, యాంకర్

-మిగతా2లో



## సుప్రీంకోర్టుకు చేరిన తిరుమల లడ్డూ వివాదం..



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెను దుమారం రేపిన తిరుమల లడ్డూ కల్తీ వివాదం వ్యవహారం మరింత ముదిరింది. ఈ ఇష్యూ ఇప్పుడు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టుకు చేరింది. లడ్డూ వివాదంపై విచారణ జరిపించాలని కోరుతూ పలువురు వ్యక్తులు దేశ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. వైసీపీ నేత వైవీ సుబ్బారెడ్డి ఈ మేరకు పిటిషన్ వేశారు. లడ్డూ వివాదంపై సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో విచారణ చేయించాలని కోరారు.

ఇందులో నిజానిజాలను నిగ్గు తేల్చాన్నారు. చంద్రబాబు వేసిన సిట్ లో వాస్తవాలు బయటకు వచ్చే అవకాశం లేదన్నారు.సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి పర్యవేక్షణలో ఫుడ్ టెక్నాలజీ నిపుణులతో విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు వైవీ సుబ్బారెడ్డి. అటు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులోనూ పిటిషన్ దాఖలు చేశారాయన. వైసీపీపై సీఎం చంద్రబాబు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని తన పిటిషన్ లో పేర్కొన్నారు వైవీ సుబ్బారెడ్డి. దీనిపై హైకోర్టు విచారణ చేపట్టనుంది.

2లో

## ప్రయాణం.. ప్రమాదం!

- పొట్టిపాడు-ఆనందపురం ప్రధాన రహదారిలో ధ్వంసమైన వంతెన
- పొట్టిపాడు వద్ద శిథిలావస్థకు చేరిన ఏలూరు కాల్వపై వంతెన
- ఇరువైపులా విరిగిపోయిన రైలింగ్
- భయపెడుతున్న వంతెన మధ్యలో ఏర్పడిన రంధ్రం
- పట్టించుకోని ఆర్ అండ్ బీ అధికారులు
- బిక్కుబిక్కుమంటూ రాకపోకలు సాగిస్తున్న వాహనచోదకులు



ఉంగుటూరు, : మండలంలోని పొట్టిపాడు-ఆనందపురం ప్రధాన రహదారిలో ఏలూరుకాలువపై నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరి ప్రమాదాలకు నిలయంగా మారింది. ప్రధాన కాలువపై పెద అవుటపల్లి, పొట్టిపాడు వద్ద ఎన్నో ఏళ్లక్రితం నిర్మించిన వంతెనలను ఆర్అండ్‌బీ, నీటిపారు దలశాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో అవి శిథిలస్థితికి చేరాయి. ముఖ్యంగా పొట్టిపాడు వంతెన దశాబ్దాల కాలంగా ఎటువంటి మరమ్మతులకు నోచుకోకపోవడంతో ఎప్పుడు కూలిపోతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వంతెనకు ఇరువైపులా నిర్మించిన రెయిలింగ్‌లు సగం మేర విరిగిపోయి ధ్వంసమవడంతోపాటు వంతెన మధ్యలో ఏర్పడిన రంధ్రంవల్ల ఏక్షణం ఏప్రమాదం ముంచుకొస్తుందోనని పాదచారులు, వాహనదారులు భయాందోళనలకు గురవుతున్నారు. నిత్యం ఈ వంతెనపైనుంచి వందలాది వాహనాలు పొట్టిపాడు, ఆనందపురం, పొణుకుమాడు, ఉంగుటూరుకు రాకపోకలు సాగిస్తాయి. ప్రతిరోజూ వివిధవర్గాల ప్రజలు, రైతులు, వ్యాపారులు, ఉద్యోగులు మండల కేంద్రమైన ఉంగుటూరుకు ఆటోలు, బైక్‌లపై ఈమార్గం గుండానే వెళ్లివస్తుంటారు. రాత్రివేళల్లో ఈ బ్రిడ్జిమీదుగా వెళ్లాలంటే బిక్కుబిక్కుమంటూ వెళ్లాల్సిందే. ఏమాత్రం ఏమరుపాటుగా వున్నా వాహనంతో సహా కాలువలో పడిపోవాల్సిందేనని ప్రజలు హడలెత్తి పోతున్నారు. ఇదిలావుండగా వంతెనకు రెండువైపులా నిర్మించిన కనెక్టివిటీ రోడ్డు భారీవర్షాలకు కోతకు గురై గుంతలమయం కావడంతో రైతులు, వ్యవసాయకూలీలు పొలంపనులకు బిక్కుబిక్కుమంటూ వెళ్తున్నారు.

-మిగతా2లో

## ఇకపై వన్ స్టేట్.. వన్ డిజిటల్ కార్డు..



2లో

**హైదరాబాద్:** తెలంగాణలో ఫ్యామిలీ డిజిటల్ కార్డులు(స్మార్ట్ కార్డ్) ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. ఇందుకు రాష్ట్రవ్యాప్తంగా పైలట్ ప్రాజెక్టులు చేపట్టేందుకు అధికార యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ప్రతీ నియోజకవర్గంలోనూ ఒక అర్బన్, ఒక రూరల్ ప్రాంతాన్ని ఎంచుకుని పైలట్ ప్రాజెక్టు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఇందుకు అవసరమైన చర్యలు తక్షణమే చేపట్టాలని అధికారులకు సూచించారు. రేషన్, హెల్త్ కార్డులతోపాటు సంక్షేమ పథకాలన్నిటికీ ఇకపై ఒకటే కార్డు ఉండేలా సీఎం రేవంత్ రెడ్డి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. "వన్ స్టేట్.. వన్ డిజిటల్ కార్డ్" విధానంతో ముందుకెళ్లాలనే యోచనలో కాంగ్రెస్ సర్కార్ ఉంది. ఫ్యామిలీ డిజిటల్ కార్డుతో ఎక్కడైనా సంక్షేమ పథకాలను పొందేలా వాటిని రూపొందిస్తున్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డుతోనే కుటుంబ సభ్యులందరికీ ఆరోగ్య సేవలు అందించనున్నారు. అందులో ప్రతీ ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ ఉండాలని ఇప్పటికే రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

# రాజకీయాల్లోకి మరికొందరు కింజరాపు వారసులు..

అచ్చెన్నాయుడు మరో సోదరుడు హరివరప్రసాద్ కూడా టెక్కలి రాజకీయాల్లో యాక్టివ్‌గా ఉంటూ ఇంటర్నల్ పాలిటిక్స్ నడిపిస్తూ ఉంటారు. ఎర్రన్న కూతురు భవాని 2019లో జగన్ సునామీలో కూడా రాజమండ్రి ఎమ్మెల్యేగా గెలిచారు. ఇప్పుడు ఆమె భర్త ఆదిరెడ్డి వాసు శాసనసభ్యుడిగా కొనసాగుతున్నారు. బాబాయ్ అచ్చెన్నాయుడు అబ్బాయి రామ్మోహన్ నాయుడు ఇద్దరు రాష్ట్ర, జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పుతూ తమ సత్తా నిరూపించుకుంటున్నారు.

ఇది ఇలా ఉంటే బాబాయ్ అబ్బాయిలకు తోడుగా ఇప్పుడు కింజరాపు కుటుంబం నుంచి కొత్త నాయకులు ప్రత్యక్ష రాజకీయాల్లోకి దిగుతున్నారన్న టాక్ జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది. కింజరాపు అచ్చెన్నాయుడు సోదరుడు కింజరాపు ప్రభాకర్ మొన్నటి వరకు పోలీసు శాఖలో అడిషనల్ ఎస్పీగా పనిచేశారు. ఈ మధ్యే పదవీ విరమణ చేసిన ఆయన రాజకీయాల్లోకి వస్తారన్న టాక్ వినిపిస్తోంది.

ప్రభాకర్ మాత్రమే కాదు మరో ఇద్దరు యువ నాయకులు కింజరాపు ఫ్యామిలీ నుంచి రాజకీయాల్లోకి వచ్చి తమ సత్తా నిరూపించుకునేందుకు సిద్ధమవుతున్నారు. అన్న రామ్మోహన్ నాయుడు బాటలో నడవాలని ఆసక్తి చూపిస్తున్నారు. అచ్చెన్న కుమారుడు కింజరాపు కృష్ణమోహన్‌నాయుడు, హరిప్రసాద్ కొడుకు కింజరాపు సురేష్ రాజకీయాల్లోకి దిగేందుకు గ్రౌండ్ సిద్ధం చేసుకుంటున్నారు.

ఇప్పటికే టెక్కలి అసెంబ్లీ, శ్రీకాకుళం పార్లమెంట్‌లో పాగా వేసిన కింజరాపు కుటుంబం ఇప్పుడు వెలమ సామాజికవర్గం ఎక్కువగా ఉండే నియోజకవర్గాల్లో పాగా వేసేందుకు ప్రణాళికలు రచిస్తోందన్న టాక్ బలంగా వినిపిస్తుంది. ఇప్పటికే సురేష్ నాయుడు నిమ్మాడ గ్రామ సర్పంచ్ బరిలో నిల్చుని విజయం సాధించారు. ఇక ప్రభాకర్ నాయుడు, కృష్ణమోహన్ ఎలా ఏంట్రీ ఇస్తారన్న దానిపై ఆసక్తికర చర్చలు నడుస్తున్నాయి.

వీళ్లే కాదు కింజరాపు ఫ్యామిలీకి చాలామంది రాజకీయ నేతలు బంధువులుగా ఉన్నారు. పెందుర్తి ఎమ్మెల్యే, మంత్రి బండారు సత్యనారాయణ కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు మామ అవుతారు. అతని కూతురును పెళ్లి చేసుకున్నారు రామ్మోహన్ నాయుడు. ఎర్రన్న నుంచి మొదలైన కింజరాపు ఫ్యామిలీ రాజకీయ ప్రస్థానం అంచెలంచెలుగా పెరుగుతూ వస్తోంది.

# సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వాలి

డాక్టర్ జి సమరం, డాక్టర్ దుర్గారావు, రిటైర్డ్ జడ్జి డాక్టర్ చక్రధర్, మైనారిటీ ప్రతినిధులు మౌలానా బిలాల్ అహ్మద్ నద్వి, ఫారూఖ్ షుబ్లీ ఫాదర్ జోసఫ్, సర్దార్ పింకీ జి హరి సిందర్ సింగ్ తోపాటు వివిధరంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈసందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ మానవతా విలువలతో జీవనం సాగించినప్పుడే, కష్టాల్లో ఉన్న ఎదుటివారిని ఆదుకోవడం ద్వారా, అండగా నిలబడడం ద్వారా మానవత్వం పరిమళిస్తుందని అన్నారు.నైతిక విలువలు,ప్రేమ, నమ్మకం, సత్ ప్రవర్తన తో కూడిన క్రమశిక్షణ తదితర వాటిని ప్రతి ఒక్కరూ అనుసరించడం, ఆచరించడం ద్వారా మన సమాజం -మన బాధ్యత నినాదంతో సమాజాభివృద్ధిలో భాగస్వాములు అవ్వాలని పిలుపునిచ్చారు. సర్వ మతాలకు నిలయంగా భారతదేశం ప్రపంచంలోనే ఒక ప్రత్యేకతను సాధించుకున్నదని, ఆదర్శప్రాయంగా నిలిచిందని, జాతి,కుల మతాలకు అతీతంగా సర్వ మత సౌభ్రాతృత్వం మరింత పరిఢవిల్లాలంటే ప్రజలంతా ఐకమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. భారీ వర్షాలతో కృష్ణానది, బుడమేరు ఉగ్రరూపంతో విజయవాడ అతలాకుతలమైందని, ప్రాణ ఆస్తి నష్టం జరిగిందని అన్నారు. విపత్తు కారణంగా దిక్కుతోచని స్థితిలో ఉన్న ముంపు వరద బాధితులను ఆదుకునేందుకు కుల మతాలకు అతీతంగా ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు వేల సంఖ్యలో దాతృత్వ చేతులు అండగా నిలవడమే మన సమాజం- మన బాధ్యత జ్ఞప్తికి తెచ్చిందని అన్నారు. విపత్కర పరిస్థితులలో ఆపన్న హస్తాల చేయూతతో అతి తక్కువ సమయంలోనే వరద బాధితులను ఆదుకోవడం లో ప్రభుత్వ చర్యలు సఫలీకృతం అయ్యాయని అన్నారు.ఈ సమావేశంలో వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు ప్రధాన వక్తలుగా ప్రసంగించారు

# కూటమి ప్రభుత్వం 100 రోజులపాలనపై ప్రముఖుల ప్రశంసలు..

**క్రీడాకారుల తరపున శుభాకాంక్షలు..**

“ప్రభుత్వంలో ఉన్నతోద్యోగంలో కొనసాగుతున్నందుకు గర్వంగా భావిస్తున్నా. అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు. ఆర్థిక కష్టాలను, విపత్తులను ఆయన సమర్థంగా ఎదుర్కొన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవంతోనే రాష్ట్రం విపత్తుల నుంచి బయటపడింది. సీఎంకు క్రీడాకారుల తరపున శుభాకాంక్షలు. ప్రజలకు ఇలాంటి ప్రభుత్వమే కావాలి”

**- పీవీ సింధు, బ్యాడ్మింటన్ ప్లేయర్**

**విజనరీ లీడర్..**

“రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల కురిసిన వర్షాలు, వరద విలయంలోంచి ప్రజలను బయట పడేయడంలో చంద్రబాబు విజన్, పాలన కనిపించాయి. ప్రభుత్వం విపత్తును సమర్థంగా ఎదుర్కొంది. ఆయన పాలనాదక్షత వల్లే వరద కష్టాల్లోంచి ప్రజలు త్వరగా కోలుకోగలిగారు.”

**- పుల్లెల గోపీచంద్, బ్యాడ్మింటన్ శిక్షకుడు**

**అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందాలి..**

“కూటమి ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే ఆంధ్రప్రదేశ్ తారాజువ్వలా దూసుకెళ్తోంది. ఉమ్మడి రాష్ట్రానికి సీఎంగా చంద్రబాబు ఉన్నప్పుడు క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించారు. ఆఫ్రో ఏషియన్ గేమ్స్‌కు హైదరాబాద్‌ను వేదికగా నిలిపారు. ఇప్పుడు ఆయన పాలనలో క్రీడలతో పాటు అన్ని రంగాల్లోనూ ఏపీ అభివృద్ధి చెందాలి.”


# ఇకపై వన్ స్టేట్.. వన్ డిజిటల్ కార్డు..

అర్హులందరికీ వాటిని అందేలా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డుల మానిటరింగ్‌కు జిల్లాల వారీగా వ్యవస్థ ఉండాలని రేవంత్ పేర్కొన్నారు. రాజస్థాన్, హర్యానా, కర్ణాటక లాంటి ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న విధానాలనూ అధ్యయనం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ విధానం పూర్తి స్థాయిలో కార్యరూపం దాల్చి అమలైతే అన్ని సంక్షేమ పథకాలకూ ఒకటే కార్డు ఇచ్చినట్లు అవుతుంది. వాటి ద్వారానే ప్రజలు సంక్షేమ పథకాలను వినియోగించుకోవాల్సి ఉంటుంది.

మరోవైపు రాష్ట్రంలో అక్టోబర్ రెండో తారీకు నుంచి స్మార్ట్ కార్డులు ఇవ్వబోతున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రతీ నియోజకవర్గంలో 3,500కార్డులు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. సంక్రాంతి లోపు స్మార్ట్ కార్డులు ఇచ్చి పేదలకు సన్న బియ్యం ఇవ్వనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ ఖరీఫ్ పంట నుంచే సన్నవడ్లకు రూ.500 బోనస్ ఇవ్వబోతున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మార్కెట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సంలో మంత్రి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు.

# ప్రయాణం.. ప్రమాదం!

కాగా రైతులు తాము పండించిన పంట ఉత్పత్తులను ట్రాక్టర్లు, లారీలద్వారా ఈవంతెనపైనుంచి తరలించాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సిన పరిస్థితి. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ఏలూరు కాలువపై శిథిలావస్థకు చేరిన వంతెనలకు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టి, ప్రమాదాలు జరగకుండా నివారించాలని ప్రజలు, వాహనచోదకులు కోరుతున్నారు.



# మైనార్టీ సంక్షేమ న్యాయశాఖ లపై సీఎం సమీక్ష

.ముస్లిం మైనారిటీ వర్గాలకు అందే పథకాలను రీస్ట్రక్చర్ చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. గత తెలుగు దేశం ప్రభుత్వంలో ఇచ్చిన పథకాలు, ఎన్నికల్లో ప్రకటించిన హామీల నేపథ్యంలో....ఇప్పుడున్న పరిస్థితులకు అనుగుణంగా పథకాల రూపకల్పన చేయాలని..వీటి కోసం పథకాలను రీ స్ట్రక్చర్ చేయాలని సిఎం ఆదేశించారు. మైనారిటీ సంక్షేమం పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడు సచివాలయంలో సమీక్ష చేశారు. రాష్ట్రం లో గత ప్రభుత్వ హయాంలో మైనారిటీ సంక్షేమం తీవ్ర నిర్లక్ష్యానికి గురైన విషయాన్ని వివరిస్తూ... మైనార్టీల సంక్షేమం కోసం చేపట్టాల్సిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై మైనారిటీ సంక్షేమ, న్యాయ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షలో మాట్లాడుతూ ప్రధాన మంత్రి జన్ వికాస్ కార్యక్రమం కింద మంజూరైన రూ.447 కోట్లు కు సంబంధించి పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చెయ్యాలని ఆదేశించారు. తెలుగు దేశం ప్రభుత్వంలో మంజూరై కొంత మేర నిర్మాణాలు జరిగిన షాదీకానాలు, ఇతర నిర్మాణాలు పూర్తి చెయ్యాలని సిఎం ఆదేశించారు. ప్రారంభం కాని పనులను రద్దు చేసి పున సమీక్ష చేయాలని సూచించారు. కడపలో హజ్ హౌస్ కోసం నాడు తెలుగు దేశం ప్రభుత్వం రూ. 24 కోట్లు మంజూరు చేసి అందులో రూ.15 కోట్లు ఖర్చు చేసిందని,80 శాతం నిర్మాణం పూర్తి అయ్యిందని అధికారుల తెలిపారు. ఈ హజ్ హౌస్ నిర్మాణాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చెయ్యాలని సిఎం సూచించారు. మైనారిటీ విభాగానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి చెందిన పలు శిక్షణా సంస్థలు ఇక్కడ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. అలాగే గుంటూరు క్రిస్టియన్ భవన్ కు నాడు తెలుగు దేశం ప్రభుత్వం రూ.16కోట్లు మంజూరు చేయగా 50 శాతం పనులు పూర్తి అయ్యాయని అధికారులు వివరించగాఆ పనులు పూర్తి చెయ్యాలని సిఎం ఆదేశించారు. వక్ఫ్ బోర్డు భూముల సర్వే రెండేళ్లలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. మైనారిటీలకు ఇచ్చే ఎకనమిక్ సపోర్ట్ స్కీమ్స్ ను రీ స్ట్రక్చర్ చేయాలని సూచించారు. ఇకపోతే వక్ఫ్ బోర్డ్ ల్యాండ్స్ డవల్మెంట్స్ కు అధికారులు ప్రతిపాదించగా సిఎం అంగీకారం తెలిపారు. వక్ఫ్ బోర్డు ల్యాండ్స్ ను అభివృద్ధి చేయాలని అందులో ఆ వర్గానికి చెందిన వారే భాగస్వాములుగా ఉండేలా చూడాలని అన్నారు. వక్ఫ్ బోర్డు కు ఆదాయం తేవడంతో పాటు భూముల అభివృద్ధి ఫలాలు ఆ వర్గానికే అందేలా చూడాలని సూచించారు. అదే విధంగా నూర్ భాషా కార్పొరేషన్ ఏర్పాటుకు సిఎం అంగీకారం తెలిపారు. ప్రభుత్వ శాఖలు మత కార్యక్రమాల్లో అనవసర జోక్యం చేసుకోవద్దని వారి గౌరవాలకు భంగం కలగకుండా ప్రభుత్వ శాఖలు



పనిచేయాలని సిఎం సూచించారు. ఇమామ్ లకు, మౌజన్ లకు నెలకు గౌరవ వేతనం కింద రూ.10 వేలు, రూ.5 వేలు ఇస్తామన్న హామీని త్వరల్లో అమల్లోకి తేవాలని అధికారులకు చంద్రబాబు సూచించారు. అర్హత ఉన్న ఇమామ్ లను ప్రభుత్వ ఖాజీలు గా నియమించాలని సిఎం తెలిపారు. మసీదుల నిర్వహణకు రూ. 5 వేలు ఆర్థిక సాయం., విజయవాడ గన్నవరం ఎయిర్పోర్ట్ నుంచి హజ్ యాత్రకు వెళ్లే హజ్ యాత్రికులకు రూ. 1 లక్ష సాయం ఇచ్చే కార్యక్రమాలకు కూడా శ్రీకారం చుట్టాలని సిఎం ఆదేశించారు. క్రిస్టియన్ల కు స్మశాన వాటికలు కేటాయింపు కోసం జిల్లా కలెక్టర్ల ద్వారా ప్రక్రియ మొదలు పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీశాఖ అధికారులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టుకు చేరిన తిరుమల లడ్డూ వివాదం..

టీటీడీ బోర్డు మాజీ ఛైర్మన్, రాజ్యసభ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి తరుపున సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు ఆయన తరుపు న్యాయవాది పొన్నవోలు సుధాకర్ రెడ్డి.

”దుర్మార్గమైన కలుషిత ప్రచారంతో కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయి. కోర్టు వారు ఒక రిటైర్డ్ జడ్జితో కానీ సిట్టింగ్ జడ్జితో కానీ.. జడ్జి గారి ఆధ్వర్యంలో ఎక్స్ పర్ట్ కమిటీ వేసి ఇందులో నిజాలు నిగ్గు తేల్చాలని కోరుతున్నాం. నేనే కేసు పెట్టి నేనే జడ్జిని అయితే ఎలా.. చంద్రబాబు వ్యవహారం అచ్చం అలానే ఉంది. అది న్యాయసమ్మతం కాదు. లడ్డూ వివాదంపై సిట్ వేస్తామని చంద్రబాబు చెప్పడం పద్దతి కాదు. న్యాయ సమ్మతమూ కాదు. నేనే ఆరోపించి, నేనే శిక్ష వేస్తానంటే అది ధర్మం కాదు. మీకెందుకు భయం? మీకు ఇబ్బంది ఎందుకు? స్వతంత్ర ప్రతిపత్తి గత గౌరవ న్యాయమూర్తులతో విచారణ చేయిస్తాం. ఎక్స్ పర్ట్ కమిటీతో ఎంక్వైరీ జరిపిస్తామంటే ఎందుకు వద్దంటున్నారు? అదే కరెక్ట్.. నేను మళ్లీ మళ్లీ చెబుతున్నా నెయ్యి రేటు కంటే.. జంతువులు, పంది కొవ్వు ధరే ఎక్కువ. కొంతమంది వ్యక్తులు, ఒక వర్గం.. లడ్డూ వివాదాన్ని సృష్టించారు. కోట్లాది మంది భక్తుల మనోభావాలను కలుషితం చేయాలనే దుర్మార్గమైన ప్రయత్నం ఇది. మూడు టెస్టులు కాకుండా నెయ్యి లోపలికి వెళ్లదు. ఆ మూడు టెస్టుల్లో తక్కువ ఉందనే మేము వెనక్కి పంపించాము. దాన్ని మీరు మళ్లీ తీసుకుని టెస్టు చేస్తే ఎలా?” అని లాయర్ పొన్నవోలు సుధాకర్ రెడ్డి అన్నారు.మొత్తంగా సుప్రీంకోర్టు జోక్యంతోనే లడ్డూ వివాదం వ్యవహారంలో వాస్తవాలు వెలుగులోకి వస్తాయని వైవీ సుబ్బారెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. శ్రీవారి లడ్డూ ప్రసాదం కలుషితం అయ్యిందా లేదా? దీని వెనుక జరుగుతున్న ప్రచారం.. వీటన్నింటికి తెరదించాలంటే కోర్టు జోక్యం చేసుకోవాలన్నారు. కోర్టు పర్యవేక్షణలోనే కల్తీ నెయ్యి వివాదంపై విచారణ జరగాలంటూ వైవీ సుబ్బారెడ్డి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఫుడ్ ఎక్స్ పర్ట్స్ నేతృత్వంలో ఈ ఎంక్వైరీ జరగాలని ఆయన పిటిషన్ లో పేర్కొన్నారు.

# సంజామలలో స్మశానం స్థలం అక్రమనపై ఆర్డీఓ విచారణ.

## 60 సెంట్ల స్మశాన స్థలం ఆక్రమణకు గురైందని కలెక్టర్ కు గ్రామస్తులు పిర్యాదు. గ్రామస్తులను విచారించిన ఆర్డీఓ .



**సంజామల సెప్టెంబర్ 23 (రిపబ్లిక్ న్యూస్):**

జిల్లాలో భూ కబ్జా దారులు రెచ్చిపోతున్నారు.పొలాలు,భూములకు రెక్కలు రావడంతో కండ,అంగ,రాజకీయ బలం ఉన్నవారు రెచ్చిపోతున్నారు.వాగులు,వంకలు ఆక్రమణలు చేయడంతో ప్రకృతి విలయతాండవం చేస్తుంది.కొందరి వల్ల ఎందరో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.చివరకు అక్రమార్కులు స్మశానాలు సైతం అక్రమించుకుంటున్నారు.ఈ నేపథ్యంలోనే సంజామల గ్రామంలో కొద్దిరోజుల క్రితం స్మశానం ను కొందరు కబ్జా చేశారు.గతంలో కొన్నేళ్ల క్రితం మనసున్న మారాజు గ్రామ ప్రజలు స్మశానం లేక ఇబ్బందులు పడుతున్నారని గ్రహించారు.స్మశానానికి దాదాపు 60 సెంట్ల స్థలాన్ని దానం చేశారు.నాటి నుంచి నేటి వరకు గ్రామస్తులకు స్మశాన సమస్య పరిష్కారం అయింది.కొద్ది రోజుల క్రితం కొందరు స్మశాన స్థలంపై కన్నేసి స్మశానాన్ని కొద్ది మేర దున్ని వేశారు.గ్రామస్తులు వారిని ప్రశ్నించడంతో అధికార,అంగ,ధన భలంతో గ్రామస్తుల పై దురుసుగా ప్రవర్తించారు.ఎదురించే శక్తి లేకపోవడంతో తమకు న్యాయం చేయాలని గ్రామస్తులు అందరూ నంద్యాల కలెక్టర్ రాజకుమారికి ఫిర్యాదు చేయడంతో ఆర్డిఓ విచారణ జరిపారు.

# వికలాంగులకు ట్రై సైకిల్ పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్.



**నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 23, రిపబ్లిక్ న్యూస్. ::**

ఇటీవల నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వికలాంగులైన బండి ఆత్మకూరుకు చెందిన రమణారెడ్డి, మిట్నాల గ్రామానికి చెందిన వేణుగోపాల్ లు మూడు చక్రాల సైకిల్ ఇవ్వాలని కలెక్టర్ ని కోరుతూ అర్జీలు సమర్పించగా కలెక్టర్ స్పందిస్తూ మూడు చక్రాల సైకిళ్ళ పంపిణీకి చర్యలు తీసుకుంటూ.... సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో అర్జీదారులైన వికలాంగులకు ట్రై సైకిళ్లను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ జి రాజకుమారి.

# వైసీపీ హయాంలో శ్రీవాణి ట్రస్ట్ పేరుతో అడ్డగోలుగా దోచుకున్నారు



**ఎన్టీఆర్** జిల్లా, (గొల్లపూడి): వైసీపీ హయాంలో శ్రీవాణి ట్రస్ట్ పేరుతో అడ్డగోలుగా దోచుకున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు ఆరోపించారు. టికెట్లు అమ్మి రసీదులు ఇచ్చిన లెక్కలు ఉన్నాయా? అని ప్రశ్నించారు. టీడీపీ గొల్లపూడి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. లక్షలాది సేవా టిక్కెట్లు బ్లాక్‌లో అమ్ముకుని వందల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. ఒక్క వైవీ సుబ్బారెడ్డే 3 లక్షల 75 వేల టిక్కెట్లు బ్లాక్‌లో అమ్ముకున్నారని ఆరోపించారు.

ఎంత ధైర్యం ఉంటే గోవింద నామాలు స్మరించాల్సిన తిరుమలలో వైవీ సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులు జగన్నామ స్మరణ చేస్తారని మండిపడ్డారు. జగన్ రెడ్డి చేసిన దుర్మార్గాలను సమర్థిస్తూ వైసీపీ నేతలు పెద్ద ఎత్తున హిందూ ధర్మంపై విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. సీబీఐ, ఈడీ కేసుల్లో ముద్దాయిగా ఉండి తిరుమల పవిత్రను దెబ్బతీసే కార్యక్రమాలు చేసిన సుబ్బారెడ్డి జగన్‌కు సూపర్ స్వామిలా కనపడుతున్నారా? అని ప్రశ్నించారు. ఇడుపుల పాయలో వైవీ సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులు చేసే ప్రార్థనలు ప్రజలంతా చూశా రని విమర్శలు చేశారు.తిరుమలలో ఎన్ని వేల కోట్లు దోపిడీ చేశారో బయటకు రావాలని.. నెయ్యి మీదే ఐదేళ్లలో రూ. 450 కోట్ల దోపిడీ చేశారని సంచలన ఆరోపణలు చేశారు. వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి, ధర్మారెడ్డిలపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. లండన్ మందులు సరిగా వాడకపోవడం వల్ల జగన్ రెడ్డి ఇష్టానుసారం ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. ప్రధాని మోదీకి రాసిన లేఖలో ఆవులను మేపక పోవడం వల్ల పరీక్షల్లో తేడాలు వచ్చాయంటూ దుర్మార్గంగా మాట్లాడుతున్నారని అన్నారు. దేశ ప్రధానికి రాసిన లేఖలో టెండర్ల ప్రక్రియ సక్రమంగా జరగ లేదంటూ, తిరు మలలో ల్యాబ్ లేదంటూ పచ్చి అబద్ధాలు చెప్పారని అన్నారు. ల్యాండ్, శాండ్, వైన్, మైనుల్లో లక్షల కోట్లు దోచేసి తాడేపల్లి కొం పకు తరలించినా జగన్ రెడ్డి ధన దాహం తీరలేదని చెప్పారు. తిరుమలపై జగన్ రెడ్డి కన్ను పడటంతో కరుణాకర్‌రెడ్డిని, సీబీఐ ఈడీ కేసుల్లో ముద్దాయి అయిన వైవీ సుబ్బారెడ్డిని చైర్మన్లుగా చేశారనన్నారు. నిందితులను బోర్డ్ డైరెక్టర్లుగా చేశారని ఆరోపించారు. ఐదేళ్లపాటు చేయాల్సిన పాపాలు, దుర్మార్గాలు చేసి పశ్చాత్తాపం లే కుండా మాట్లాడటం తిరుమల పట్ల వారి వైఖరిని తెలియజేస్తుందని అన్నారు. వారు దుర్మార్గంగా మాట్లాడుతున్నారని చెప్పారు. ఈ దుర్మార్గులను వెంటనే అరెస్టు చేసి సమగ్ర విచారణతో కఠినంగా శిక్షించి ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తుల మనోభావాలు కాపాడాలని దేవినేని ఉమామహేశ్వరరావు వెల్లడించారు.

# ఆర్థిక సంక్షోభంలోనూ హామీలు అమలు

**పీసీపల్లి ,సెప్టెంబరు 23:** రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నా, ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందనడానికి నిదర్శనమే వంద రోజుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే సాక్ష్యమని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని మురుగుమ్మి గ్రామంలో సోమవారం ఇది మంచి ప్రభుత్వంకార్యక్రమంనిర్వహించారు.ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డితో కలిసి ఇంటిం టికి తిరిగి స్టిక్కర్లు అంటించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ సీఎంగా చంద్రబాబునాయుడు బాధ్యతలు చేపట్టిన వంద రోజుల్లో గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలను జనసేన, బీజేపీల సహకారంతో చేసి చూపించారన్నారు. మురుగుమ్మి గ్రామ ప్రజల కోరిక మేరకు విద్యుత్ లోవోల్టేజీ సమస్యను పరిష్కరించేందుకు నూతన సబ్‌స్టేషన్‌ను మంజూరు చేస్తున్నట్టు చెప్పారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనంసింహారెడ్డి మాట్లాడుతూ పీసీపల్లి మండలాన్ని వెలుగొండ ఆయకట్టు పరిధిలోకి చేర్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఆర్డీవో జాన్ఇర్విన్, ఇన్‌చార్జ్ ఎంపీడీవో రమణారెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు వేమూరి రామయ్య, వెంగళాయపల్లి, నేరేడుపల్లి, గుదేవారిపాలెం సర్పంచ్‌లు కరణం తిరుపతయ్య, పల్లా మల్లికార్జున్, కనపర్తి శాంసన్, వివిధ శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **మట్టి రోడ్లులేని గ్రామాలుగా తీర్చిదిద్దటమే ప్రభుత్వ లక్ష్యం**

**పామూరు :** మట్టిరోడ్డు లేని గ్రామాలుగా తీర్చిదిద్దటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. సోమవారం పామూరు పట్టణంలో ఉపాధి నిధులతో చేప ట్టనున్న 23 సీసీ రోడ్ల నిర్మాణానికి మంత్రి రవికుమార్ ఎమ్మెల్యే డాక్టర్ ఉ గ్రనరసింహారెడ్డితో కలిసి శిలాఫలకం ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాజీ సర్పంచ్ డీవీ మనోహర్ అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి గొట్టిపా టి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ పాలనలో పంచాయతి నిధులను పక్కదారి పట్టించారని అన్నారు.ఎంపీటీసీ బొల్లా నరసింహారావు, యారవ, తదితరులు పాల్గొన్నారు.

# ఏఈవోల సమస్యలు పరిష్కరించాలి

## కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు వినతి పత్రం ఇస్తున్న ఏఈవోలు

**నారాయణపేట, సెప్టెంబరు 23 :** సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఏఈవోలు కలెక్టర్ సిక్తా పట్నాయక్‌తో పాటు జిల్లా వ్యవసాయాధికారి జాన్ సుధాకర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో వ్యవసాయ విస్తరణ అధికారులు అధిక పని ఒత్తిడితో సతమతం అవడంతో పాటు డిజిటల్ పంటల సర్వేతో క్షేత్ర స్థాయిలో మహిళా ఏఈవోలకు భద్రత కొరవడిందన్నారు. క్షేత్ర స్థాయిలో వ్యవసాయ సాయకులు (వీఏఏ)లను నియమించాలని కోరారు. ఏడేళ్లుగా ఎలాంటి సదుపాయాలు లేక అదనంగా ఇతర శాఖల విధులు నిర్వహిస్తూ తీవ్ర పనిభారంతో ఒత్తిడికి గురి అవుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. దివ్యాంగులు, వయస్సు పైబడిన వారికి ఇబ్బందులు తప్పడం లేదన్నారు. డిజిటల్ క్రాప్ సర్వే కోసం ప్రతీ 1000 ఎకరాలకు ఒక సహాయకుడిని ఉపయోగించాలి, మొబైల్ ఫోన్ హ్యాంగ్ కాకుండా అధిక ర్యామ్‌ది కేటాయించాలి, రిస్క్ అలవెన్స్ నెలకు రూ.ఐదు వేలు, ట్రావెలింగ్ అలవెన్స్ నెలకు రూ.ఐదు వేలు ఇవ్వాలన్నారు. క్షేత్ర స్థాయిలో వ్యవసాయ విస్తరణ అధికారులతో ఇతర సమస్యలపై ఏఈవో సంఘాలతో చర్చలు జరిపి ఈనెల 26 లోగా స్పష్టమైన ప్రకటన చేయాలని, లేకుంటే 27 నుంచి నిరసన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు.

# జగన్ నీ మతం, కులం ఏదో చెప్పండి

**జగన్ నీ మతం, కులం ఏదో చెప్పండి**
**టీటీడీని అపవిత్రం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి.**
**కేంద్రం జోక్యం చేసుకొని హిందూ దేవాలయాలను రక్షించాలి.**
**టీటీడీ లడ్డు కల్తీనీ సీఎం చంద్రబాబు సాక్ష్యాలతో బయటపెట్టడం అభినందనీయం**
**- మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి**

కర్నూల్ సెప్టెంబర్ 23( రిపబ్లిక్ న్యూస్): ప్రపంచంలోనే తిరుమల తిరుపతి దేవస్థానంకు ఎంతో విశిష్టత, ప్రత్యేక ఉందని, వాటిని వై ఎస్ రాజశేఖర్ రెడ్డి, వై ఎస్ జగన్ పాలనలోనే అపవిత్రం, విధ్వంసం చేస్తూ హిందూ సమాజానికి ద్రోహం చేశారని, కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని టీటీడీ ఆలయ పవిత్రతను కాపాడి, ఆస్తులకు రక్షణ కల్పించాలని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు.

సోమవారం కర్నూలు పాత కంట్రోల్ రూమ్ సమీపంలోని బైరెడ్డి కాంప్లెక్స్ లో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జగన్ ఏ మతమో, కులమో చెప్పాలని డిమాండ్ చేశారు. మతం మార్చుకున్న, నాస్తికులు భూమన కరుణాకర్ రెడ్డి, వై వి సుబ్బారెడ్డిలను టీటీడీ బోర్డు చైర్మన్లుగా చేయడమే పరోక్షంగా హిందూ సమాజంపై దాడిగా బైరెడ్డి అన్నారు.

గత వై ఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో ఏడు కొండల వేంకటేశ్వరస్వామి కి చెందిన ఏడు కొండలను ధ్వంసం చేసేందుకు ఏడు కాదు ఐదు కొండలే అని ఏకంగా ప్రభుత్వం జీవో తెస్తే ఆనాడు హిందూ సమాజం తీవ్ర ఆందోళన చెందిందని, ఆ జీవో రద్దు కోసం తన నాయకత్వం లో తిరుపతిలోనే పెద్ద ఎత్తున ఆందోళన చేయగా టీడీపీ అధినేత చంద్రబాబు తమ నిరసనకు మద్దతు ఇవ్వడం, ఆ జీవో రద్దు అయ్యేలా హిందూ సమాజం ఆందోళన చేసిన విషయం గుర్తు చేశారు.

హిందువుల ఇంటి దేవుడు తిరుమల తిరుపతి శ్రీవేంకటేశ్వరస్వామి అని, టీటీడీ లడ్డును ఎంతో పవిత్రంగా భావించి స్వామి దర్శనం అనంతరం ఇంట్లో పూజ చేసి నలుగురికి పంచడం హిందువుల ఆచారం అన్నారు.

ఎంతో పవిత్రంగా భావించే తిరుపతి లడ్డును కల్తీ చేసి, గొడ్డు, చేపల కొవ్వు కల్పి అపవిత్రం చేసి ప్రపంచంలోని హిందువుల మనోభావాలను జగన్ దెబ్బతీశారని బైరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

సీఎం చంద్రబాబు ఎంతో ముందు చూపుతో టీటీడీ లడ్డు లో కల్తీని సాక్ష్యంతో నిరూపించి ప్రజల ముందు ఉంచారని, మరో మారు ఇలాంటి తప్పు జరగకూడదు అన్న చంద్రబాబు నిర్ణయం అభినందనీయం అన్నారు.



గత జగన్ వైసీపీ పాలనలో కూడా అదే వరవడి కొనసాగిస్తూ ఏ ఇతర మతస్థుల ప్రార్ధనాలయాల జోలికి పోకుండా కేవలం హిందూ దేవాలయాల ధ్వంసం, అపవిత్ర కార్యక్రమాలు జరిగాయని, హిందూ దేవాలయ ఆస్తులపై దాడులు పెరిగాయని, అన్యమతస్థులు హిందూ ఆలయాలను అపవిత్రం చేస్తున్నా వైసీపీ పాలనలో అడ్డుకోలేదని బైరెడ్డి ఆరోపించారు.


జగన్ పాలనతో ప్రముఖ పుణ్య క్షేత్రం శ్రీశైలం లడ్డు ప్రసాదంలో చికెన్ ఎముకలు గుర్తించిన భక్తులు అధికారులకు పిర్యాదు చేస్తే ఇంతవరకు చర్యలు లేవని బైరెడ్డి గుర్తు చేశారు.

బళ్లారిలోని బ్రిటిష్ సైన్యంకు వై ఎస్ రాజారెడ్డి గొడ్డు మాంసం సరఫరా చేశారని చరిత్ర చెబుతోందని, ఇలాంటి జగన్ కుటుంబంకు హిందూ దేవతల మహిమలు, పవిత్రత ఏమి తెలుసని, ప్రత్యక్షంగా, పరోక్షంగా హిందూ సమాజం చెడు కోరుకునే జగన్ కు బుద్ధిచెప్పాల్సిన అవసరం ఉందన్నారు.

రాజకీయాలకు అతీతంగా హిందూ సమాజం తమ ఆలయాల పవిత్రత, ఆస్తుల రక్షణకు ముందుకు రావాలని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు.

## కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా జయరామిరెడ్డి.





వెలుగోడు సెప్టెంబర్ 23 రిపబ్లిక్ న్యూస్ నంద్యాల జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా వెలుగోడు పట్టణవాసి కెమిస్ట్ ముక్క మల్ల జయరామిరెడ్డి ఎన్నికయ్యారు. అదేవిధంగా వెలుగోడు పట్టణానికి చెందిన కెమిస్ట్ బలుసా రాము కార్యవర్గ సభ్యునిగా ఎన్నిక కావడం జరిగింది. నంద్యాల పట్టణంలో జరిగిన కెమిస్ట్ డ్రగ్గిస్ట్ జిల్లా కార్యవర్గ సమావేశంలో అధ్యక్ష కార్యదర్శులు బి.దామోదర్ రెడ్డి ,బి.రమేష్ బాబు లు ఎన్నిక చేసినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షుడు జయరాం రెడ్డి కార్యవర్గ సభ్యుడు రాములు మాట్లాడుతూ అసోసియేషన్ అభివృద్ధికి, నియమ నిబంధనలకు కట్టుబడి ఉంటామన్నారు. వీరి ఎన్నిక పట్ల బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు తమ అభినందనలు తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



ఆళ్లగడ్డ ప్రజా రిపబ్లిక్ న్యూస్: ఆళ్లగడ్డ పట్టణంలోని శారద శిల్పకళా మందిరం ఆవరణంలో దురగడ్డ రవీంద్ర చారి, సావిత్రమ్మ దంపతుల ఆధ్వర్యంలో వెంకటసుబ్బారెడ్డి హాస్పిటల్ ఎండి డాక్టర్ నరసింహారెడ్డి, డాక్టర్ శివ నాగేశ్వరమ్మ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారుఈ వైద్య శిబిరంలో ఆర్థోపెడిక్ డాక్టర్ లక్ష్మారెడ్డి, కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ చంద్రిక, డయాబెటిక్ స్పెషలిస్ట్ డాక్టర్ యశ్వంత్ రెడ్డి, జూనియర్ డాక్టర్లు దాదాపు 500 మందికి పైగా శిల్పి కళాకారులకు మరియు స్థానిక ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో దురగడ్డ రవీంద్ర చారి, సావిత్రమ్మ దంపతులు, కుమార్తె భువనేశ్వరి, వడ్ల సుబ్బయ్య ఆచారి, మధు, ఆర్థోపెడిక్ డాక్టర్ లక్ష్మారెడ్డి, కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ చంద్రిక, డయాబెటిక్ స్పెషలిస్ట్ డాక్టర్ యశ్వంత్ రెడ్డి, జూనియర్ డాక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాలలో విదేశీ భాషలపై శిక్షణ



పాణ్యం సెప్టెంబర్ 23 రిపబ్లిక్ న్యూస్:నంద్యాల నెరవాడలోని శాంతిరాం ఇంజనీరింగ్ అటానమస్ కళాశాలలో ఫ్రెంచ్ మరియు స్పానిష్ విదేశీ భాషలు నేర్పించుటకు హైదరాబాద్ కు సంభందించిన ఐ ఎఫ్ ఎల్ ఏ పి సంస్థతో మెమొరాండం అఫ్ అండర్ స్టాండింగ్ కుదురుచుకుంది అని కళాశాల ప్రిన్సిపాల్ ఎం.వీ. సుబ్రహ్మణ్యం తెలిపారు. సోమవారం రోజున ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ, ఫ్రెంచ్ అండ్ స్పానిష్ భాషలు నేర్చుకోవటం వలన సాఫ్ట్వేర్ ఉద్యోగాల ఇంటర్వ్యూ లలో ఉపయోగం ఉంటుందని ప్రిన్సిపాల్ చెప్పారు. అలాగే ఈ విదేశీ భాషలు నేర్చు కోవటం ద్వారా విద్యార్థులు విదేశాలలో కూడా సులభంగా ఉద్యోగాలు సంపాదించొచ్చు అని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న ఐ ఎఫ్ ఎల్ ఎ పిసంస్థ ఆపరేషనల్ డైరెక్టర్ హృతిక్ రోహన్ మాట్లడుతూ, లెవెల్ ఏ వన్ చదివి పరీక్ష పాస్ అయిన విద్యార్థులకు లెవెల్ ఏ వన్ సర్టిఫికెట్ పొందవచ్చు అని చెప్పారు.

కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ప్రిన్సిపాల్ డాక్టర్ఎం వీ సుబ్రహ్మణ్యం తో పాటు, ఐ ఎఫ్ ఎల్ ఏ పి సంస్థ ఆపరేషనల్ డైరెక్టర్ హృతిక్ రోహన్, కెరీర్ డెవలప్మెంట్ సెల్ డీన్ జె. డేవిడ్ సుకీర్తి కుమార్, కెరీర్ డెవలప్మెంట్ సెల్ ఇన్చార్జ్, మరియు సెకండ్ ఇయర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ ,సర్పంచ్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్

నంద్యాల సెప్టెంబర్ 23 (రిపబ్లిక్ న్యూస్): స్థానిక చాపిరేవుల గ్రామంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ,సర్పంచ్ కార్యాలయాన్ని ముఖ్యఅతిథిగా నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి తులసి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించడం జరిగింది

ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ చాపిరేవుల గ్రామ ప్రజలు అందరూ కలిసికట్టుగా ఉండి చాపిరేవుల గ్రామాన్ని అభివృద్ధి వైపు నడిపించాలని కోరారు అనంతరం ఇక్కడ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం చాలా మంచి పరిణామం అని తాగునీటిని అందరికీ అందించడం మంచి ఉద్దేశమని అన్నారు అలాగే ఇక్కడ సర్పంచ్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడం వల్ల ప్రజలకు ఏ సమస్య వచ్చినా కార్యాలయానికి వచ్చి వారి సమస్యను తెలపడానికి సులువుగా ఉంటుందని ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినందుకు చాపిరేవుల టిడిపి నాయకులను ప్రజలను అభినందించడం జరిగింది

ఈ కార్యక్రమంలో సర్పంచ్ డిఎన్



రాజు , బిజ్జల బాలస్వామి రెడ్డి , చంద్రశేఖర్ రెడ్డి , భూపాల్ రెడ్డి , రామకృష్ణారెడ్డి , పులిమద్ది సుబ్బరాయుడు , మారెళ్ళ సంజీవ , మంటి రాజశేఖర్ , గంటల నాగరాజు , అప్పుపోగుల మల్లయ్య, పాలపులిమద్ది తదితరులు పాల్గొన్నారు

## కేఎన్ఎం మున్సిపల్ హై స్కూల్, నంద్యాల లో ఎస్ జి ఎఫ్ జిల్లా స్థాయి క్రీడా పోటీలు.

**బాల బాలికల 14, 17 వయసు విభాగాల త్రో బాల్, ఫెన్సింగ్, టెన్నికాయిట్ సెలక్షన్.**

నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 23, రిపబ్లిక్ న్యూస్. :: ఉమ్మడి కర్నూల్ ఎస్ జి ఎఫ్ క్రీడలకు సంబంధించి నంద్యాల జిల్లా క్రీడాకారుల ఎంపిక పోటీలు. బాల బాలికల14, 17 వయసు విభాగాల త్రో బాల్,

ఫెన్సింగ్, టెన్ని కాయిట్ ఆటలలో బాలబాలికలకు ఎస్ జి ఎఫ్ జిల్లా స్థాయి క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపిన నిర్వాహకులు. ఈనెల 25 వ తేది బుధవారం రోజు ఉదయం 10 గంటలకు పట్టణంలోని కేఎన్ఎం మున్సిపల్ హై స్కూల్, డిప్యూటీ డిఈ ఓ

కార్యాలయం వద్ద గల క్రీడా ప్రాంగణంలో ఉమ్మడి కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి శ్యాముల్, నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్ రెడ్డి, ఉమ్మడి కర్నూలు జిల్లా ఎస్జీఎఫ్ సెక్రటరీ గిడ్డయ్య ల ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు నంద్యాల జిల్లా ఎస్జీఎఫ్ సెక్రటరీ శివకుమార్ తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులు సెలక్షన్లకు తీసుకుని వచ్చే క్రీడాకారుల ఏంట్రీ ఫార్మ్ను అలాగే మి డే మీల్స్ ఫామ్స్ ని తప్పనిసరిగా తీసుకొని రావలె నాని తెలిపారు. సెలక్షన్లకు వచ్చే క్రీడాకారులకు భోజన వసతులు ఏర్పాటు చేయడమైనది అని తెలిపిన నంద్యాల జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రటరీ శివకుమార్. పూర్తి వివరాలకు ఈ 9985091796 ఫోన్ నెంబర్ లో సంప్రదించవచ్చని తెలిపారు. మిడ్ డే మీల్స్ ఫామ్స్ ను కచ్చితంగా తీసుకొని రావలెననీ, భోజనానికి సంబంధించిన ప్లేట్లు, వాటర్ బాటిల్, తదితరాలు క్రీడాకారులే తెచ్చుకోవాలని తెలిపారు. ముఖ్యముగా క్రీడాకారులు తమ క్రీడలకు సంబంధించిన క్రీడా సామాగ్రిని క్రీడాకారులే తెచ్చుకోవలెననీ తెలిపారు.

## ఘనంగా సంకేత భాష దినోత్సవం.



వెలుగోడు సెప్టెంబర్ 23 రిపబ్లిక్ న్యూస్ వెలుగోడు పట్టణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం సంకేత భాష దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.మనం ఎవరికైనా విషయం చెప్పాలంటే భాషతోపాటూమాట్లాడాలి. అలాగే వినగలగాలి. మరి బధిరుల పరిస్థితేంటి... వారు మాట్లాడలేరు, వినలేరు. అందువల్ల వారికి సమాచారం అందించేందుకు పుట్టినదే సంకేత భాష అని ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ హెగ్డే తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా చాలా సంకేత భాషలున్నాయి వాటిని ప్రాధాన్యాన్ని గుర్తిస్తూ వాటిపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 23ను అంతర్జాతీయ సంకేత భాషా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం అని సైన్స్ ఉపాధ్యాయులు రవిశంకర్ అన్నారు. దివ్యాంగులు (చెవిటివారు) కూడా అన్ని విషయాలూ తెలుసుకోవాలి. అది వారి హక్కు అంటూ ఐక్యరాజ్య సమితి సంకేత భాషలను ప్రోత్సహిస్తోంది అని ఉపాధ్యాయురాలు అన్నపూర్ణమ్మ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఏడు కోట్ల మంది పైగా బదిరులు ఉన్నారు. వారు 300 పైగా సంకేత భాషల్ని వాడుతున్నారు అని ఉపాధ్యాయులు సయ్యద్ మొయినుద్దీన్ తెలిపారు. అనంతరం సంకేత భాష ఉపాధ్యాయులు ఎన్ అన్నపూర్ణమ్మ, వినిత రెడ్డి లని పూలమాల శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సౌభాగ్యమ్మ, రేణుక, రమాదేవి, హైమావతి, నాగవాణి పాల్గొన్నారు.

## శానిటేషన్ వర్కర్స్ కు హెల్త్ క్యాంపు.

**అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ అంకిరెడ్డి.**



నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 23, రిపబ్లిక్ న్యూస్. :: పురపాలక శాఖ కార్యాలయం శానిటేషన్ వర్కర్స్ కు హెల్త్ క్యాంపు శాంతిరాం మెడికల్ కళాశాల వైద్యుల చేత నిర్వహించడం జరిగింది. సోమవారం మున్సిపల్ టౌన్ హాల్ నందు పట్టణంలో దాదాపు 350 మంది పురపాలక శాఖ శానిటేషన్ వర్కర్స్ కు శాంతిరాం వైద్య కళాశాల వైద్యుల తో వివిధ రకాల పరీక్షలు నిర్వహించినట్లు నంద్యాల పురపాలక కార్యాలయం అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ అంకిరెడ్డి తెలిపారు. స్వచ్ఛతాహి సేవా పక్షోత్సవాలు సందర్భంగా పురపాలక శాఖ శానిటేషన్ సిబ్బందికి హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేశామని అన్నారు . ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ, శివ ప్రసాద్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, శానిటేషన్ వర్కర్స్, సచివాలయ హెల్త్ సెక్రటరీలు, సిబ్బంది, శాంతిరాం వైద్య కళాశాల వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూ భాష అభివృద్ధికి, రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుంది

**నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్**

నంద్యాల సెప్టెంబర్ 23 (రిపబ్లిక్ న్యూస్): జొయ ఉర్దూ కొచింగ్ డైరెక్టర్ సి అబ్దుల్ సత్తార్ ఆధ్వర్యంలో సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్, మైనారిటీ సంక్షేమ శాఖ ప్రచురితమైన టేట్ - 2024 ఉర్దూ మెటీరియల్ ను ముఖ్య అతిథిగా పాల్గొన్న నంద్యాల జిల్లా టి. డీ. పి. ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరౌజ్ చేతుల మీదుగా ఉర్దూ మాధ్యమం విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ సంక్షేమ కోసం, ఉర్దూ భాష అభివృద్ధి కొరకు, ఉర్దూ పాఠశాలల బలోపేతం చేసేందుకు, ఉర్దూ విద్యార్థుల కు గుణాత్మకం గా విద్యా అందించటకు ఎల్లప్పుడు తగు చర్యలు తీసుకుంటుందని తెలుపారు. ఉర్దూ విద్యార్థులకు 1997 స్పెషల్ డి. ఎస్. సి. మాదిరిగా త్వరలో ప్రత్యేక డి. ఎస్. సి ద్వారా రాష్ట్ర స్థాయి లో ఖాళీ గా ఉన్న ఉర్దూ పోస్టుల భర్తీకి ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకుంటుందని చెప్పారు.

తదనంతరం జొయ ఉర్దూ కొచింగ్ సెంటర్ లో శిక్షన పొందిన 165 విద్యార్థులకు ఉచిత మెటీరియల్ పంపిణీ



చేయడం జరిగింది.

ఈ సందర్భంగా జొయ ఉర్దూ కొచింగ్ డైరెక్టర్ సి. అబ్దుల్ సత్తార్ మాట్లాడుతూ, రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్. ఎమ్. డీ. ఫారూఖ్

ఆదేశాల మేరకు తరుపున 01/08/2024 నుండీ 23/09/2024 వరకు 45 రోజుల పాటు ఉచిత ఉర్దూ టేట్ శిక్షణ తరగతులు నిర్వహించారు. మరియు మంత్రి గారి చలువ వల్లే రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వం తరుపున టేట్ 2024 ఉచిత మెటీరియల్ పంపిన చేయడం, నంద్యాల జిల్లాలో ఈ కార్యక్రమాన్ని జొయ ఉర్దూ కొచింగ్ సెంటర్ కు నమ్మకం తొ అప్పగించడం సంతోషంగా ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా హాజరు అయిన ఉల్మా అధ్యక్షుడు అయమ్మ , జమాత్-ఈ-ఇస్లామి హింద్ అధ్యక్షుడు హఫీజ్ అంజద్ భాష సిద్దీఖి,ఉర్దూ డి. ఐ. హస్మొద్దీన్ అబ్దుల్ సమద్ మాట్లాడుతూ జోయ ఉర్దూ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ సి అబ్దుల్ సత్తార్ గారి ఆధ్వర్యంలో వారి బోధన సిబ్బంది చక్కగా ప్రణాళిక ప్రకారం టేట్ - 2024 శిక్షణ తరగతులు నిర్వహించడం హర్షనియం అన్నారు. త్వరలో జరిగే డి. ఎస్. సి శిక్షణా తరగతులు ఉచితంగా నిర్వహించి, ఉచిత మెటీరియల్ పంపిణీ చేయుట కు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కోరారు..

ఈ సందర్భంగా మైనారిటీ ఉర్దూ విద్యార్థుల కు జొయ ఉర్దూ కొచింగ్ సెంటర్ స్థాపించి విద్యా సేవలు చేస్తున్న కోచింగ్ సెంటర్ డైరెక్టర్ సి. అబ్దుల్ సత్తార్, ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎన్. ఎమ్. డీ. ఫిరౌజ్ గారిని శిక్షణ పొందిన విద్యార్థులు ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో జొయ ఉర్దూ కొచింగ్ కు అన్ని విధాలా తొడ్వాతు అందిస్తూ విద్యార్థుల కు శిక్షణ ఇచ్చిన ఆంధ్ర ప్రదేశ్ ఉర్దూ టిచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ సి. అబ్దుల్ అజీజ్, నంద్యాల జిల్లా అధ్యక్షులు, షమీమ్ బాను, ప్రధాన కార్యదర్శి అంజద్ షరీఫ్, సి. ఆర్. పి. వకీల్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు ఆటలతోనే ఆరోగ్యం



పాణ్యం సెప్టెంబర్ 23 ( రిపబ్లిక్ న్యూస్)::

పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు ఆటలు ఆరోగ్యాన్ని, మానసిక ఉల్లాసాన్ని, ఐకమత్యాన్ని, అవగాహనను, కల్పిస్తాయని ఎంపీపీ హుస్సేన్ బి తెలిపారు. సోమవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానాల్లో మండల స్థాయిలో ప్రభుత్వ ప్రైవేటు విద్యార్థులకు 7 అంశాల ఆటల పోటీలు నిర్వహించారు. కబడ్డీ, కోకో ,పరుగు పందెం, వాలీబాల్, యోగ, అంశాలలో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. పై క్రీడల్లో అత్యంత నైపుణ్యం కనపరిచిన విద్యార్థులను నియోజకవర్గస్థాయిలో ఆడేందుకు ఎంపిక చేస్తామని వ్యాయామ ఉపాధ్యాయులు తెలిపారు. అనంతరం ఆయా క్రీడలను ప్రజాప్రతినిధులు అధికారులు ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో ఎంఈఓ సుబ్రహ్మణ్యం, ప్రధానోపాధ్యాయురాలు మేరి సునీత, సర్పంచ్ పల్లవి, ఎంపీటీసీ రంగ రమేష్, ఆంగ్లభాష ఉపాధ్యాయుడు జిలాని భాష, కబడ్డీ మాజీ క్రీడాకారుడు గోపి వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ పాలనకు వంద రోజులు

## ఫిర్యాదులను నిర్ణీత సమయంలోపల పరిష్కరించండి

-జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా



**నంద్యాల క్రైమ్ సెప్టెంబర్ 23, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన సుమారు 135 ఫిర్యాదిదారుల సమస్యలను జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో స్వయంగా ఫోన్ లో మాట్లాడి చట్టపరిధిలో ఫిర్యాదిదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ లో మాట్లాడి పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఈ "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యాక్రమంలో సివిల్ తగాదాలు, అత్తారింటి వేధింపులు,కుటుంబ కలహాలు,అన్నదమ్ముల ఆస్థి పంపకాలలో మనస్పర్థలు మొదలగునవి ఉన్నాయి. ఈ కార్యక్రమంలో సిఐలు మోహన్ రెడ్డి, ఏరిషా వలి, ఆదినారాయణ రెడ్డి, నిరంజన్ రెడ్డి, ప్రియతమ్ రెడ్డి, యువరాజు, సురేష్ పాల్గొన్నారు.



## ఉర్దూ విద్యార్థులకు ఉర్దూ మాధ్యమంలోనే సీబీఎస్సీ పరీక్షపత్రాలు ఇవ్వాలి.



**వెలుగోడు సెప్టెంబర్ 23 రిపబ్లిక్ న్యూస్** ఉర్దూ మీడియం లో విద్యను అభ్యసించు వారికి ఉర్దూలోనే ప్రశ్నాపత్రాలను ఇవ్వాలని ఎస్ డి పి ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం అబ్దుల్లా బెగ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూలి2021 నుంచి సీబీఎస్సీ పరీక్షలలో ఉర్దూ మాధ్యమ విద్యార్థుల కు ఉర్దూ మాధ్యమంలో ప్రశ్నపత్రాలు ఇవ్వకూడదని కేంద్ర ప్రభుత్వము నిర్ణయించడం పద్ధతి కాదన్నారు.భారతదేశంలో ముస్లింలపై జరుగుతున్న వివక్షలో ఇదీ ఒకటి అని, ఒకటవ తరగతి నుంచి ఉర్దూ మీడియం లో చదివిన విద్యార్థులకు పదవ తరగతికి వచ్చేసరికి తన పరీక్షలను ఆంగ్లంలో గాని హిందీలో గాని రాయమనటం ఎంతవరకు న్యాయం అన్నారు.ఈ విషయాల గురించి మన రాజకీయ నాయకులు, ముస్లింలకు ప్రాతినిధ్యం వహించేవారు (ఏ రాజకీయ పార్టీ అయినా) వారి గళం వినిపించాలన్నారు.

సెక్యులర్ అంటే అన్ని మతాలను వివక్ష లేకుండా సరి సమానంగా చూడడం అన్నారు.లేకపోతే మతరహిత రాజ్యం గా వుండడం.మరి ముస్లింలు ప్రజానీకంలో ఒక భాగం కాదా, రాజ్యాంగం వారికి వారి భాషా, వారి సంస్కృతి సాంప్రదాయాలు పూర్వీకులు వారికి ఇచ్చిన ఆస్తిపాస్తులను కాపాడుకోవడానికి రక్షణగా ఎన్నో హక్కుల్నిచ్చింది వీటిని కాలరాస్తూ ఉంటే తాము నాయకుల మంటూ, రాజకీయాలు చేసేవారు ఏం చేస్తున్నారన్నారు.

గతంలో ఒక బిజెపి రాజకీయ నాయకుడు మాట్లాడుతూ, ముస్లింలు మాత్రమే ఉర్దూ చదువుతారని, పరీక్ష దిద్దే వాళ్లు కూడా వాళ్లే ఉంటారని కాబట్టి తమ వాళ్లకు, వాళ్ళు ఇష్టానుసారంగా మార్కులు వేసుకుంటున్నారని అభియోగం చేశారన్నారు. బహుశా అందువల్ల ఉర్దూలో పరీక్ష పేపర్లు ఇవ్వమని కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు ఉందన్నారు. దీనిపైప్రజాస్వామ్యవాదులందరూ న్యాయ పోరాటం చేయాలన్నారు .

## మృతి చెందిన గడే కారి కుటుంబానికి ఆర్థిక చేయూత...

**ఆళ్ళగడ్డ ప్రజా రిపబ్లిక్ న్యూస్:** ఆళ్లగడ్డ పట్టణంలోని రెహమాన్ వీధిలో నివాసం ఉండే గడేకారి జమాల్సా హఠాత్తుగా చనిపోవడంతో కుటుంబం దిక్కుతోందని పరిస్థితులలో మునిగిపోయింది. ఈ విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ భవనిర్మాణ కార్మికులు వర్కర్లు సబ్ కాంట్రాక్టర్లు బిల్డర్లు అంతా కలిసి తమ వంతు సహాయంగా సోమవారం సాయంత్రం రూ. 20 వేలు రూపాయలు ఆ కుటుంబానికి సహాయం ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ హుస్సేన్ వల్లి వైస్ ప్రెసిడెంట్ లక్ష్మన్న వైస్ ప్రెసిడెంట్ కంబగిరి ట్రెజరర్ శీను పెద్ద దస్తగిరి సూరి తదితరులు పాల్గొన్నారు.




## అభివృద్ధి అంటేనే తెలుగుదేశం తెలుగుదేశం అంటేనే అభివృద్ధి పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

**గడివేముల. సెప్టెంబర్ (23) రిపబ్లిక్ న్యూస్**

గత ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో గత ప్రభుత్వ పాలకుల స్వలాభం కొరకు దొరికిన దగ్గర దొరికినంత అప్పులు చేసి మన రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్ర ప్రదేశ్ గా తయారు చేస్తే తరువాత అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం వందరోజుల పాలనలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని ఈ ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు. మండలంలోని బిలకలగూడ గ్రామంలో

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి . ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వినతి పత్రాల ద్వారా కొందరు తమ సమస్యలను విన్నవించగా, మరి కొందరు మా ఇబ్బందులను తొలగించాలని అభ్యర్థించడంతో తక్షణమే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ పట్టణాలు , గ్రామీణ వ్యవస్థలు నిర్వీర్యం అవుతున్న పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం వాటిని బలోపేతం చేసి అభివృద్ధికి బాటలు వేస్తోందని అన్నారు. వందరోజుల పాలన దిగ్విజయంగా ముగించుకుని అభివృద్ధివైపు ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తుందని చెప్పారు. ప్రజలకు ఉపయోగపడే పనులను మాత్రమే ప్రభుత్వం చేపడుతుందని స్పష్టం చేశారు. ప్రజలలోకి వెళ్లాలి, వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారన్నారు. అన్ని పట్టణాలలో , గ్రామాలలో ఈ కార్యక్రమాలు వారం రోజులు పాటు జరుగుతాయన్నారు . అధికారంలోకి రాగానే పింఛన్ సొమ్ము రూ.మూడు నుంచి రూ.నాలుగు వేలకు పెంచడం, దివ్యాంగులకైతే రెండింతలు చేసి రూ.6,000లు ఇవ్వడం శు




భ పరిణామం అన్నారు. భూములకు భద్రతలేక, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేశామన్నారు. వంద రోజుల్లోనే 16,437 డిఎస్సి పోస్టుల విడుదల చేశాం, అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించామన్నారు. కేవలం ఐదు రూపాయలకే అన్నా క్యాంటీన్ల ద్వారా టిఫిను, భోజనం అందిస్తున్నామని తెలిపారు. ప్రజా ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుని, ప్రజలకు ఉపయోగపడే పనులనే ప్రభుత్వం చేపడుతుందని తెలిపారు. పొదుపు సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలను 10 లక్షల రూపాయలు దాకా అందిస్తున్నామని చెప్పారు. వరద విపత్తు సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి 10 రోజులు బస్సులోనే ఉండి ప్రజలకు సహాయక చర్యలు అందేలా చూశారన్నారు. విపత్తు ప్రభావాన్ని తగ్గిస్తూ సహాయక చర్యలు అందించడంలో కృతార్థులయ్యారన్నారు . గ్రామాలలో ఉపాధి హామీ పథకం కింద రహదారులు, మురికి కాల్వలు నిర్మిస్తామన్నారు. గ్రామంలోని 20 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశామని తెలిపారు. గడివేముల నుండి బిలకలగూదురు కు వెళ్ళటానికి రోడ్డు సరిగ్గా లేకపోవడంతో రోడ్డు నిర్మాణానికి11 లక్షల రూపాయలను మంజూరు చేసినామని తెలిపారు. అభివృద్ధి పనులలో నాణ్యత పాటించాలని, రాజీ పడరాదని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా 175 చోట్ల అన్న క్యాంటీన్ అను ప్రారంభించి ఐదు రూపాయలకే భోజనం మరియు టిఫిన్ అందించి నిరుపేదలకు కడుపు నింపుతున్నామని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారం ల్యాండ్ టైటిల్ యాక్టును రద్దుచేసి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించామని అన్నారు. తిరుపతి అంటే మనకు ఎంతో పవిత్రమైన పుణ్యక్షేత్రం అని రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు తిరుపతిలో వెంకటేశ్వర స్వామిని



దర్శనం చేసుకున్న తర్వాత తిరుపతిలో తయారు చేసే లడ్డు ఎంత పవిత్రమైనదీ అటువంటి లడ్డును గత ప్రభుత్వ పాలకులు పశువులకు సంబంధించిన కొవ్వు నుంచి తయారుచేసిన నెయ్యిని వాడారాని తెలిపారు. ఇందుకు సంబంధించిన చైర్మన్లను మరియు బోర్డ్ మెంబర్లపై విచారణ జరిపి వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిలకల గూడూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ ఎస్సీఏ రఫిక్, మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, జయంత్ రెడ్డి, జయ ప్రకాష్ రెడ్డి, ఎస్ఎఫ్ ఫరూక్, ఎస్ ఏ కాలిక్, మండల టిడిపి నాయకులు దేశం సత్యనారాయణరెడ్డి, మాజీ మండలాధ్యక్షులు వంగాల శ్రీనివాస్ రెడ్డి, బూజునూరు రామచంద్రారెడ్డి, దిలీప్ రెడ్డి, కంది శ్రీనివాసులు, రాచమల్లు శ్రీనివాసులు, శ్రీనివాస్ యాదవ్, షేక్ నజీర్ అహ్మద్,కృష్ణ యాదవ్, భోధనం విజయభాస్కర్, సర్పంచ్ అనసూయమ్మ, సర్పంచ్ మాలిక్ భాష, శివారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, తాసిల్దార్ విద్యాసాగర్, మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, ఏపీ ఓ రమణ, అన్ని శాఖలకు చెందిన అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధన దిశగా జిల్లా అభివృద్ధి ప్రణాళికలను రూపొందించండి.

### క్యూ ఆర్ కోడ్ స్కాన్ ద్వారా ప్రజల అభిప్రాయాలను సేకరించండి. క్షేత్ర స్థాయి అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయండి. అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

**నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 23, రిపబ్లిక్ న్యూస్**

స్వర్ణాంధ్ర 2047 దార్శనిక పత్ర రూపకల్పనలో భాగంగా జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు సమగ్ర ప్రణాళికలను రూపొందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జిల్లా, మండల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సెంటినరీ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా స్వర్ణాంధ్ర 2047 ప్రణాళికపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్ఓ ఏ. పద్మజ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలోని కీలక రంగాలపైన దృష్టి సారించి జిల్లా అభివృద్ధి ప్రణాళికలను తయారు చేయాలన్నారు. ప్రతి గ్రామపంచాయతీలో గ్రామ సభలు నిర్వహించి స్వర్ణాంధ్ర 2047 విజన్ అభివృద్ధి రూపకల్పనపై చర్చించడంతో పాటు కరపత్రాలు, పోస్టర్ల ద్వారా ఇంటింటికి సమాచారం అందించి అవగాహన కల్పించాలన్నారు. ప్రజలు, రైతులు, యువత నుండి ఫీడ్ బ్యాక్ సేకరించి జిల్లా అభివృద్ధి ప్రణాళికలో భాగస్వాములను చేయాలన్నారు. స్వర్ణాంధ్ర 2047 ప్రణాళిక రూపకల్పనకు తమ స్మార్ట్ ఫోన్ ద్వారా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ప్రజల అభిప్రాయాలను స్వీకరించి వివరాలను పొందుపరిచే విధంగా చర్యలు తీసుకొని అభివృద్ధి ప్రణాళికలను రూపొందించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సహాయ గణాంక అధికారులు ఎంపీడీవోలకు సహకారం అందించి మంచి ప్రణాళికతో డాక్యుమెంట్ రావాలని సూచించారు. రానున్న ఐదు సంవత్సరాలలో జిల్లాను అభివృద్ధి చేసేందుకు మండల విజన్ ప్రణాళికలను ఈనెల 30వ తేదీలోగా రూపొందించాలన్నారు. జిల్లా విజన్ ప్రణాళికలను అక్టోబర్ 15వ తేదీలోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. వంద రోజులలో సాధించిన విజయాలపై ఇది మంచి ప్రభుత్వం లోగోను ప్రతి ఇంటికి సచివాలయ సిబ్బంది ద్వారా చేరవేయాలన్నారు. నిర్దేశించిన రోజువారీ లక్ష్యాన్ని పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. గత మూడు రోజుల నుండి ఇది మంచి ప్రభుత్వం ప్రజా వేదిక



కార్యక్రమాలలో తాను పాల్గొన్నానని ప్రతిచోట ప్రజలు చిన్న చిన్న సమస్యలపై అనేక ఫిర్యాదులు బహిరంగంగా చేస్తున్నారన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది ఏమాత్రం బాధ్యత లేకుండా విధులు నిర్వహించడం స్పష్టంగా కనిపిస్తోందని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేసారు. క్షేత్రస్థాయి సిబ్బంది పనితీరుపై జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు ఎందుకు పర్యవేక్షణ చేయలేకపోతున్నారని... చెబితే తప్ప పనులు చేయరా అని కలెక్టర్ ప్రశ్నించారు. చేయకూడని పనులను మిమ్మల్ని చేయమని చెప్పడం లేదని డిపార్ట్మెంట్ల వారీగా నిర్వర్తించాల్సిన విధులపై కూడా ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది తమ దృక్పథాన్ని మార్చుకొని పనుల్లో నాణ్యత, నిబద్ధత కనపడకపోతే ఏ మాత్రం ఉపేక్షించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం స్వర్ణాంధ్ర 2047 పోస్టర్ ను ఆవిష్కరించారు

## ప్రజా వినతులకు సత్వర పరిష్కారం చూపండి.

### పిజిఆర్ఎస్ కు 357 వినతులు. దస్త్రాలన్నీ ఈ ఫైల్ ద్వారా పంపండి. అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

**నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 23, రిపబ్లిక్ న్యూస్. ::**

ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం ద్వారా స్వీకరించిన ప్రజా వినతులను క్షుణ్ణంగా పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం – (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్ఓ ఎ. పద్మజ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వినతులను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ఫిర్యాదులను సీఎం గారు స్వయంగా మానిటర్ చేస్తున్న నేపథ్యంలో నాణ్యతతో ఫిర్యాదులను పరిష్కరించాలన్నారు. జిల్లాలో 84 శాతం ఫిర్యాదులను పరిష్కరించారని... నంద్యాల అర్బన్, రూరల్, పాణ్యం మండలాలలో అధికంగా పెండింగ్ ఎక్కువగా ఉందని మండల స్థాయి సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించి క్లియర్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని మండలాలలో ఫిర్యాదులను పిజిఆర్ఎస్ వెబ్సైట్ లో చూడడం లేదని చూడడానికి కూడా ఇబ్బంది ఎందుకు పడుతున్నారని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు. గ్రీవెన్స్ తమకు సంబంధించింది కాకపోతే సంబంధిత అధికారికి ఫార్వర్డ్ చేయాలే తప్ప క్లోజ్ చేయడం సరికాదన్నారు. ఫిర్యాదులలో అసంతృప్తి శాతం ఎక్కువగా ఉందని పాణ్యం, నంద్యాల, శిరివెళ్ల మండలాలలో



అధికంగా అసంతృప్తి శాతం ఉందని ఆమె తెలిపారు. ఫిర్యాదుదారులతో గౌరవంగా మాట్లాడి సమస్యలకు సరైన పరిష్కారం చూపడం లేదా సరైన కారణాలు వివరించి ఎండార్స్ ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఏపీ సేవ పోర్టల్ ద్వారా నిర్ణీత కాల పరిమితిని అధిగమించి సేవలు అందిస్తున్నారన్నారు. ముందు సబ్జెక్టు మీద కమాండ్ పెంచుకొని లోపం ఎక్కడుందో గుర్తించి సరిచేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సర్వే అండ్ ల్యాండ్స్, డిస్టిక్ రిజిస్టర్ శాఖలలో ఫిర్యాదులు అధికంగా పెండింగ్ లో ఉన్నాయన్నారు. జిల్లాలో 90 శాతం ఈ ఆఫీస్ ద్వారానే ఫైల్ పంపిస్తున్నారని డివిజన్, మండల స్థాయిలో కూడా 15 రోజులలో ఈ ఆఫీస్ ద్వారానే దస్త్రాలు రావాలని కలెక్టర్ ఆదేశించారు. పిజిఆర్ఎస్ లో కొన్ని సమస్యలు. నంద్యాల మండలం రైతునగరం గ్రామ కాపురస్తుడు శివప్రసాద్ తన ఇంటికి 50 మీటర్ల దూరంలో ఇటుకలు తయారీ ఫ్యాక్టరీ వున్న కారణంగా దుమ్ము, ధూళి వల్ల అనారోగ్యం కలుగుతోందని... ఆ ఫ్యాక్టరీ నీ అక్కడ నుండి తొలగించి వేరొక ప్రదేశానికి మార్పు చేయగలరని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు. నందికొట్కూరు మండల వాస్తవ్యుడు దౌలత్ బాషా అల్లూరు రోడ్డులో మినార్ మసీద్ నందు తాను 60 సంవత్సరాలుగా నమాజ్ చదువుతున్నానని... ప్రస్తుతం ఆ మసీద్ శిధిలావస్థలో వున్నందున కొత్త మసీద్ నిర్మించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించుకున్నారు. నంద్యాల పట్టణానికి చెందిన అబ్దుల్ ఖాదర్ తనకు పాణ్యం మండలం తమ్మరాజుపల్లె గ్రామంలో సర్వే నంబర్ 44 – 1ఏ 1ఏ నందు ఒక ఏకరా 25 సెంట్లు, సర్వే నంబర్ 44 – 2ఏ లో ఒక ఏకరా 98 సెంట్ల పొలం ఉన్నదని ఆ పొలాలను కొలతలు వేయించి మ్యాపింగ్ చేయించగలరని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో 357 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com